క్లుప్తంగా

ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

హుజూరాబాద్: మండలంలోని సింగాపూర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌సీసీ కెడెట్స్ లీడర్ షిప్ కార్యక్రమంలో భాగంగా కెడెట్లకు బుధవారం ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా హెల్త్ ఎడ్యూకేటర్ పంజాల ప్రతాప్ మాట్లాడుతూ... సమయానుగుణంగా ఆహారం తీసుకోవాలని, శిక్షణలో భాగంగా ఎక్కువ నీళ్లను తీసుకోవాలన్నారు. శరీరంలో గ్లూకోజ్ శాతం పడిపోకుండా చూసుకోవాలన్నారు. బాలికలు ఆహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపొద్దన్నారు. కార్యక్రమంలో కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ జయంత, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ రవీంద్రబాబు తదితరులున్నారు.

బోర్‌వెల్ మంజూరు


బోరుబండి వద్ద గ్రామస్తులు

రామడుగు: మండలంలోని రంగసాయిపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ బోర్‌వెల్ మంజూరు చేయించారని బీజేపీ నాయకులు తెలిపారు. బుధవారం భవనం వద్ద బోరువేసి నీటి సమస్య పరిష్కరించారు. నీటి సమస్యను పరిష్కరించిన నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

చెరువును లీజుకివ్వడం సరికాదు


మాట్లాడుతున్న ముదిరాజ్‌లు

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి సంగోజిపేట చెరువులో చేపలు పట్టుకుంటూ మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నారని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నాయకులు అన్నారు. బుధవారం ఇందుర్తిలో మాట్లాడుతూ సంఘం సభ్యులకు సమాచారం ఇవ్వకుండా, సమావేశంలో తీర్మానం చేయకుండా దళారులు చేపలు పట్టేందుకు వీలుగా చెరువును లీజుకు ఇవ్వడం సరికాదన్నారు. ఇందుర్తి సంగోజిపేట చెర్వు పరిధిలో గంగపుత్రులు, ముదిరాజ్‌లు దాదాపు 400 మంది సభ్యత్వం కల్గి ఉన్నారని, గతేడాది చేపల వేలంలో వచ్చిన రూ.ఎనిమిది లక్షలు అధ్యక్షుడు ఏం చేశాడని ప్రశ్నించారు. వాటి లెక్కలు చెప్పకుండా మళ్లీ దళారులకు ఎందుకు ఇచ్చారని అన్నారు. ఇప్పటికైనా అధ్యక్షుడు సంఘం సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆర్థిక లావాదేవీలు చెప్పాలని, లేని పక్షంలో సంఘం విచ్చిన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షుడు గౌరవెని కనుకయ్య, డైరెక్టర్ కన్నం కనుకయ్య, సభ్యులు వెంకటనర్సు,గౌరవేని తిరుపతి, లింగమూర్తి, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీతో కుదేలు

చిగురుమామిడి: ప్రైవేట్ ఆసుపత్రుల దోపడీతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన రోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం చిగురుమామిడిలో మాట్లాడారు. కొన్ని ఆసుపత్రుల్లో ఓపీ ఫీజు రూ.ఆరువందలు ఉందని, అన్ని పరీక్షలకు రూ. వేలల్లో ఖర్చు అవుతోందని, వీటికి భయపడి కొందరు రోగులు జీవితం చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వైద్యం పట్టుకుంటే రూ.పదివేలు, ముట్టుకుంటే రూ.ముప్పైవేలు అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిన మందులపై రెండు నుంచి మూడు వేల రూపాయల కమీషన్ తీసుకుంటున్నారని, వారి మెడికల్ షాపుల్లోనే కొనాలనే నిబంధనలతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణ నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరారు.

చెక్కులు అందజేత


చెక్కులు అందజేస్తున్న శ్రీనివాస్

గన్నేరువరం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వోడ్నాల నర్సయ్య, నాయకులు చింతలపల్లి నర్సింహారెడ్డి, దుడ్డు మల్లేశం, బద్దం సంపత్‌రెడ్డి, తాళ్లపల్లి రవికుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పైకప్పు.. లేకుంటే ముప్పే



చిగురుమామిడి: మండలంలోని లంబాడిపల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం పైపులైన్ గేట్‌వాల్స్ ప్రమాదకరంగా మారాయి. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు గేట్‌వాల్స్ గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. వాటిపై కప్పు వేయాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వ్యక్తవుతున్నాయి. ఈవిషయం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు సంబంధితశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా గేట్‌వాల్స్‌కు పైకప్పులు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: మండలంలోని నర్సింగపూర్ గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం భూమిపూజ చేశారు. నూతన గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, భవనం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) కింద రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించామన్నారు. భవనం ఆధునిక సౌకర్యాలతో స్థానిక పరిపాలనను సమర్థవంతం చేస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పలు పంచాయతీ భవనాల నిర్మాణం ప్రారంభమైందని, ఇవి గ్రామీణ అభివృద్ధికి ఊతమిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి రమేష్, బుడిగె కొండయ్య, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నర్సింగపూర్, పోలంపల్లి గ్రామాల నుంచి కార్యకర్తలు, స్థానికులు హాజరయ్యారు.

కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే నోటీసులు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం మాట్లాడారు. దిగువ నుంచి ఎగువకు సాగునీరు తెచ్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని, కోటి ఎకరాలకు సాగునీందరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్లు ధ్వంసమైతే మరమ్మత్ చేసి ప్రాజెక్టులో నీళ్లు నింపి సాగునీరు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై బురదజల్లే కార్యక్రమం చేపట్టిందని ఆరోపించారు. నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు రాకపోతే తీవ్రంగా నష్టపోయేది మానకొండూర్ నియోజకవర్గమేనని, ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు చేపట్టి ఆదర్శంగా నిలిచినందుకా నోటీసులు జారీ చేశారని మండిపడ్డారు. ప్రజలు ఆరు గ్యారంటీలు అడుగుతారని వారి దృష్టి మళ్లించేందుకు కేసీఆర్‌కు నోటీసులు అందజేశారని, రైతుల ధాన్యం తడిసిపోతున్నా, చనిపోతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఆంధ్రకు సాగునీరు అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి గురువుగారి ఒప్పందంలో భాగమే కాళేశ్వరం మరమ్మతు చేయకపోవడమని, మళ్లీ తెలంగాణను ఏడారిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని, నోటీసులు ఉపసంహరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్, శాతరాజు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు


తనిఖీ చేస్తున్న పోలీసులు

ఇల్లందకుంట: నకిలీ విత్తనాలు అమ్మినా, కొనుగోలు చేసినా చర్యలు తప్పవని జమ్మికుంట రూరల్ సీఐ కొరె కిషోర్, ట్రైనీ ఎస్సై దీపక్ కుమార్ అన్నారు. మండలంలోని రాచపల్లి గ్రామంలో బుధవారం వివిధ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాల క్రయవిక్రయాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులు విక్రయించాలన్నారు. వివరాలను రోజువారీగా రిజిస్టర్లలో పొందుపరచాలన్నారు. రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే దాకా భద్రపర్చుకోవాలని, ఒకవేళ రైతు నష్టపోతే ఆయా కంపెనీల నుంచి నష్ట పరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు.

ధాన్యం బస్తాలు తరలించాలి


చీమలకుంటపల్లెలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్‌వో నర్సింగారావు

గన్నేరువరం: కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంటనే తరలించాలని డీఎస్‌వో నర్సింగారావు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. మండలంలోని చీమలకుంటపల్లెలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన బస్తాలకు నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ చేసిన ధాన్యాన్ని సైతం త్వరగా తూకం వేయాలన్నారు. అలాగే ఐకేపీ ఆధ్వర్యంలోని జంగపల్లి, గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి గ్రామాల్లో కొనుగోళ్లు పూర్తియ్యాయని, ఖాసీంపేట, మైలారం, సాంబయ్యపల్లెలో త్వరలో పూర్తి కానున్నాయి ఏపీఎం లావణ్య తెలిపారు.

వినియోగించుకోవాలి

రామడుగు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో నర్సింగరాణి సూచించారు. మండలంలోని గుండి గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలతో పాటు పౌష్టికాహార ప్రాధాన్యత గూర్చి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధారాణి, వెంకటేశం, ఏఎన్‌ఎం భూదమ్మ, తార, ఆశ వర్కర్లు సునిత, అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, లక్ష్మీబాయి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, మజ్జిగ పంపిణీ

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో హనుమాన్ మాలధారణ భక్తుల రామడుగు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం పండ్లు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్ వైపు నుంచి కొండగట్టుకు వెళ్తున్న భక్తుల కోసం సహకార సంఘం భవనంలో సేద తీరడానికి కూలర్లు ఏర్పాటు చేశారు. పండ్లు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం హనుమాన్ పెద్ద జయంతి పూర్తయ్యే వరకు కొనసాగుతుందని వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు

జమ్మికుంట: పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తుండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చూడాలలని జమ్మికుంట టౌన్ ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో గంజాయి అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువత చెడు అలవాట్లకు బానిసకావద్దన్నారు. విద్యార్థి దశలోనే చెడు అలవాట్ల వైపు పిల్లలు మొగ్గు చూపే ఆస్కారం ఉందని అలాంటి సమయంలో ప్రవర్తన, మార్పులను గమనించి మంచి మార్గం వైపు నడిపించాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

కాకతీయ కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం



మానకొండూర్: ఎస్సారెస్పీ కాకతీయ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామ శివారులోని కాకతీయ కాలువలో 30–35 ఏళ్ల వయస్సు మృతదేహం ఉందని స్థానికులు సమాచారం అందించారని, మృతుడి ఒంటిపై టీషర్ట్, షార్ట్ ఉందని, మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచనట్లు వివరించారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

హుజూరాబాద్: పట్టణంలోని పాతవాడ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభ, ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం వేద పండితులు ఆగమ శాస్త్ర ప్రకారం సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, యాగశాల ప్రవేశం, వాస్తు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు వేసి యాగశాల నిర్మించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం సమర్పించారు. రామాలయంలో విమాన శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవానికి చినజీయర్‌స్వామి రానున్న సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవాలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు. స్వాగత తోరణాలు సిద్ధం చేశారు. మున్సిపల్ అధికారులు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ క్యాస చక్రధర్ తెలిపారు.

బీరన్న ఉత్సవాలు ప్రారంభం

వీణవంక: మండల కేంద్రంలో గొల్ల, కురుమల ఆరాధ్యదైవం బీరన్న ఉత్సవాలు బుధవారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా భూలక్ష్మి మహాలక్ష్మి, మడేలయ్య, సమ్మక్క, సారలమ్మ, పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి, పోచమ్మ, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో పాలు, జలంతో అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నీల మొండయ్య, వైస్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, నీల కుమారస్వామి, కులపెద్దలు నీల కుమార్, మర్రి రవీందర్, దాడ సమ్మయ్య. గెల్లు సమ్మయ్య, ముష్క ఐలయ్య, , తోట్ల మల్లయ్య, తదితరులు ఉన్నారు.

నేడు హిందూ ఏక్తాయాత్ర


ప్రచారం చేస్తున్న నాయకులు

చొప్పదండి: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఏటా నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ కోరారు. బుధవారం ఏక్తా యాత్ర పోస్టర్ ప్రచార కార్యక్రమాన్ని బీజేపీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి వైశ్య భవన్ వద్ద యాత్ర ప్రారంభమవుతుందన్నారు. గుమ్లాపూర్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశ్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, సిరిపురం గంగారాం, బొల్లం సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి గ్రామానికి బస్ సౌకర్యం ఏర్పాటు చేసినందున కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్‌కుమార్, చిగురుమామిడి మండల ఇంచార్జి ఖమ్మం వెంకటేశం, జిల్లా నాయకులు పిల్లి నర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, నాయకులు జంగ శ్రీనివాస్‌రెడ్డి, అచ్చ రవీందర్, కంది శంకర్, భీమర లక్ష్మణ్, గర్దాస్ సతీష్, బుర్ర శ్రీనివాస్, గొల్లపల్లి సదాచారి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు

భూ ఆక్రమణపై సర్వే

హుజూరాబాద్: పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద 1869 సర్వే నంబర్‌లోని కొంత భూమి ఆక్రమణకు గురైందని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బుధవారం అధికారులు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సర్వే ఏడీ ప్రభాకర్, ఆర్డీవో రమేశ్‌బాబు, తహసీల్దార్ కె. కనకయ్య, ఆర్‌ఐ శేఖర్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

ఇల్లందకుంట: గ్రామ పంచాయతీల పాలన గాడి తప్పుతోంది. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో కొందరు కార్యదర్శులు ప్రజల సొమ్ము కాజేస్తున్నారు. పంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి. గతంలో మండలంలోని సిరిసేడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన అంకూస్, గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న ఎంపీవో వెంకటేశ్వర్లు కుమ్మక్కై, జీపీ నిధులు కాజేశారని ఆర్‌టీఐ కార్యకర్త జవ్వాజి అనిల్ ఆరోపించారు. గ్రామ పంచాయతీ పలు అభివృద్ధి పనుల పేరిట రూ.1.89 లక్షలు కార్యదర్శి తన కుమారుడి పేరిట డ్రా చేశారని, నిబంధనల ప్రకారం రూ.5 వేలకు మించి కుటుంబీకుల పేరిట ఇతర అకౌంట్లకు డబ్బులు పంపరాదు. ఉన్నతాధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నిధుల దుర్వినియోగం సాఫీగా సాగుతుందన్నారు. నిధుల గోల్‌మాల్‌పై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి రికవరీ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామశివారులో హుస్నాబాద్-మానకొండూర్ ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి మధ్యలోని కల్వర్టు వద్ద పనులు చేపట్టిన కాంట్రాక్టర్ బీటీ వేయకపోవడంతో ఉదయం, రాత్రివేళ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ఆర్‌అండ్‌బీశాఖ అధికారులకు పలుమార్లు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో విన్నవించినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజశేఖర్, ఆర్‌అండ్‌బీ అధికారి, మానకొండూర్ డివిజన్ సెల్ నం : 9440818867

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

మొగిలిపాలెంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'


అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

తిమ్మాపూర్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ శాఖ సహకారంతో మండలంలోని మొగిళిపాలెం గ్రామంలో బుధవారం ×రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు₹ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు సుస్థిర సాగు పద్ధతులపై అవగాహన కల్పించి, వానాకాలం సాగుకు సమాయత్తం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని శాస్త్రవేత్త డా. పి.మధుకర్‌రావు అన్నారు. రైతులు యూరియా వినియోగం తగ్గించి, చెట్ల సంరక్షణతో పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమగ్ర నీటి యాజమాన్యం, రసాయనాల వాడకం తగ్గించడం, రశీదుల భద్రత వివరించారు. డా. శ్రావణి మాట్లాడుతూ తక్కువ యూరియా, పంట మార్పిడి, నీటి ఆదా, నేల ఆరోగ్య రక్షణపై సలహాలిచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి జి. భాగ్యలక్ష్మి పంట మార్పిడి, నీటి పొదుపును వివరించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ మాట్లాడుతూ... నష్టపరిహారం కోసం రశీదులు భద్రతంగా ఉంచుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి సురేందర్ స్వయంగా విత్తనాల తయారీ, పచ్చిరొట్ట విత్తనాల వాడకంపై సలహాలిచ్చారు. ఉద్యానశాఖ అధికారి రవళి కూరగాయల సాగు, పశువైద్యాధికారి జి. భారతి నాణ్యమైన పశుగ్రాసం తదితర అంశాలన వివరించారు. కార్యక్రమంలో 150 మంది రైతులు, వ్యవసాయ విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

ఓబన్న విగ్రహ ఆవిష్కరణ



రామడుగు: మండలం కేంద్రంలో బుధవారం ఓబన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఆవిష్కరించారు. వడ్డెర కులానికి చెందిన ఓబన్న ద్వారానే సాయుధ పోరాటాలు మొదలయ్యాయన్నారు. సైన్యాధ్యక్షుడిగా ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను చరిత్రలో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. వడ్డెర, బోయలు, చెంచులతో సంచార తెగల సైన్యాన్ని, సమర్థవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం బ్రిటిష్ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించిన వీరుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షుడు హరీశ్, రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడ్లు శీను, పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అజయ్, ప్రజాప్రతినిధులు, ఒడ్డెరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

• మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు తప్పడం లేదని, చావలేక బతుకుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజుగా చేయడానికి పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసిందని, సకాలంలో రైతుబంధు అందించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ధాన్యం అమ్ముకోవడానికి తంటాలు తప్పడం లేదని, రతు భరోసా అందరికి రాలేదు, రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని విమర్శించారు. గతంలో కంటే ప్రస్తుత యాసంగి పంటల సాగు తగ్గిందన్నారు. అకాల వర్షాల కారణంగా వడ్లు రాలిపోయాయని, సాగు నీటి సమస్యతో పొలాలు ఎండిపోయిన ప్రభుత్వం అండగా నిల్వ లేదన్నారు. సన్నరకాలకు బోనస్ ఇంతవరకు రాలేదని, గత ప్రభుత్వం జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలు సబ్సిడీపై అందిస్తే ఈ ప్రభుత్వం రెండింతలు చేసిందన్నారు. విత్తనాలు, లిక్కర్ ధరలు పెంచి ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి తీసుకువచ్చిందన్నారు.


హుజూరాబాద్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ప్రణవ్, నాయకులు

రాజీవ్‌గాంధీకి నివాళి

హుజూరాబాద్: పట్టణంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. డిపో క్రాస్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కష్ణారెడ్డి, నాయకులు తిరుపతి,కిరణ్,పుల్ల రాధ,పుష్పలత,స్వామి రెడ్డి,విజయ్, సొల్లు బాబు,దశరథం,రవీందర్ తదితరులు ఉన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి, శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, పట్టణ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రేణుకశివకుమార్‌గౌడ్, తోట స్వప్న, పార్టీ మండల అధ్యక్షుడు పర్శరామ్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, నాయకురాలు పిడుగు భాగ్యక్క, ముద్దమల్ల రవి, మండల అశోక్, పంజాల అజయ్‌గౌడ్, పోతుల శ్రీనివాస్, ఎండీ సజ్జు, పర్లపల్లి నాగరాజు, మైస మహేందర్, సిలువేరు రాజమౌళి, శ్రీనివాస్, అడెపు కిరణ్,దొడ్డె నవీన్ తదితరులు పాల్గొన్నారు.